తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
## నిజామాబాద్
శనివారం 06 ఏప్రిల్ 2024 పేజీలు 8



ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305

## మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయం

*నిజామాబాద్ ఎంపీ అరవింద్*



**నిజామాబాద్ ఏప్రిల్5 ( (ప్రజా జ్యోతి))**
జిల్లాకు 4100 కోట్ల తోటి నేషనల్ హైవే రోడ్లను నిర్మించాం. ఎంపీ ధర్మపురి అరవింద్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న జిల్లాకు సంబంధించిన తెరిపించే సత్తా వారికి లేదని, తామే ఆ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ జగిత్యాల వారి మేనిఫెస్టోను విడుదల చేసిందని ఈ మేనిఫెస్టోలో స్వామినాథం కమిటీ సిఫార్సుల మేరకు పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని పొందుపరిచారని, దేశంలో 60 ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేసిందని అన్నారు. ఇప్పటివరకు ఇప్పటివరకు ఈ పథకాన్ని ఎందుకు అమలు చేయలేదని అన్నారు. దేశంలో మోడీ

మిగతా 2లో..

# అక్కడ ఓడారు... ఇక్కడ గెలుస్తారా...?







**ఓడిన ఎంపి అభ్యర్థులు**

**పార్టీ నేతలు, సామాజిక వర్గాల పైనే ఆశలు**

**నేతలను కలుపుకు పోయేందుకు తంటాలు**

**అసేంబ్లీ ఎన్నికల్లో రెండో స్థానానికి పరిమితం**

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)

నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో సమీకరణలు మొదలు అయ్యాయి. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎవరికి వారే పావులు కదుపుతూ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. ఏ పార్టీకి ఏ పార్టీ బి గ్రూపు అవుతుందో కానీ ఇప్పుడైతే ఎవరికి వారే చక్రం తిప్పుతున్నారు. ముగ్గురికి ముగ్గురు ప్రచారంలో దూకుడు పెంచారు. జగిత్యాలకు చెందిన జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీశ్రేణులను కలుపుకునే ప్రయత్నం చేస్తుండగా, బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ నియోజక వర్గాల వారికి పట్టు పెంచుకొని పావులు కదుపుతున్నారు. ఇక బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సైతం పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఒడిపోయిన వారిని సమీకరించి, పార్టీలోని కీలక నేతలను ఏకంగా చేస్తు పక్క ప్రణాళికతో చక్రం తిప్పుతున్నారు. ఇలా ముగ్గురు ఎంపి అభ్యర్థులు మాత్రం నువ్వా నేనా అన్నట్లుగా అచితూచి అడుగులు వేస్తున్నారు. విషయం ఏమిటంటే ఈ ముగ్గురు కూడా 2023 శాసన సభ ఎన్నికల్లో ఒటమిని చావి చూసిన వారే కావడం విశేషం. వీరిలో ఇద్దరు సిట్టింగ్ ఎంపి ధర్మపురి అరవింద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌లో ఒటమి పాలయ్యారు. ఇప్పుడు ఈ ముగ్గురు కూడా నిజామాబాద్ పార్లమెంట్ స్థానం కోసం పోటీ పడటం రసవత్తరంగా మారింది.

మిగతా 2లో..

# అభ్యర్థులకు బోర్డు, ఫ్యాక్టరీ ఫీవర్

**బోర్డుపై సమాధానం చెప్పుకోలేని బిజెపి**

**కమిటీ పేరుతో రంగంలోకి కాంగ్రెస్**

**షుగర్ ఫ్యాక్టరీ ఎవరికి కలిసి వచ్చేనో.?**

**రెండింటిలో బిఆర్ఎస్ ప్రచారం**

**రసవత్తరంగా మారుతున్న బోర్డు, ఎన్ఎస్ఎఫ్**

**రైతుల మద్దతు ఎవరికో మరి.?**

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)





*ఎన్నికలు రాగానే నేనంటే నేను... నేను చేస్తానంటే నేను చేస్తా... అంటు పార్టీల అభ్యర్థులు నానాయాగి చేయడం పరిపాటిగా మారింది. నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు తీసుకు రావడం, బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడం మాతోనే సాధ్యం అంటే మాతోనే సాధ్యం అంటు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. పసుపు బోర్డు తెచ్చామని ఎంపి అరవింద్ గోంతు చించుకొని అరుస్తుంటే, తెచ్చిన బోర్డు ఎక్కడ పెట్టారో చూపించాలని కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు బల్లగుద్ది మరి సవాల్ విసురుతున్నారు. వచ్చింది వచ్చింది అని బిజెపి అంటునే, ఎన్ఎస్ఎఫ్‌ను బిజెపియే తెరిపిస్తుందని అరవింద్ చెప్పుకు వస్తున్నారు. కానీ కాంగ్రెస్ వల్లనే సాధ్యం అవుతుందని, ఇప్పటికే శాసనసభ కమిటీ వేసామని చెపుతున్నారు. ఇలా మూడు పార్టీలు ముచ్చటగా ఇప్పుడు పసుపు బోర్డును, ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీని ముందు వేసుకోని పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఊకదంపుడు ప్రసంగాలు చేస్తున్నారు.*

పసుపు బోర్డు నిజామాబాద్‌కే వచ్చింది. అధికారిక ఏర్పాట్లు జరుగుతున్నాయి. దానికి కొంత టైం పడుతుంది. బాండ్ రాసిచ్చినట్లే నిజామాబాద్‌కు పసుపు బోర్డు తీసుకువచ్చాను. షుగర్ ఫ్యాక్టరీలను సైతం బిజెపి పార్టీయే

మిగతా 2లో..

## మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు....

**రుద్రూర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :**
రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రుద్రూర్ మండలం కేంద్రంలో గల శశిరేఖ గార్డెన్ ఫంక్షన్ హాల్లో మండల బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, తాహెర్ బిన్ అమ్దాన్, రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు నడిపింటి నాగేష్, పార్వతి ప్రవీణ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి కార్తీక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయం

(మొదటిపేజీ తరువాయి..)

అధికారంలోకి వచ్చాకే రైతులకు మేలు జరిగింది అని అన్నారు. ఇక రెండవది రెండు లక్షల రుణమాఫీ కై కమిషన్ వేస్తుందట అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారని ఆయన గుర్తు చేశారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నెలలోపు పంటల బీమా పథకం ద్వారా పదివేల రూపాయలు అందిస్తామని నమ్మబలికారు. అంతేకాకుండా ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఎగుమతి దిగు దిగుమతులను ప్రోత్సహిస్తామని మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగిందని, కానీ దేశంలో ఏళ్ల తరబడి ఈ విధానం కొనసాగుతుందని ఇది కాంగ్రెస్ నాయకులకు తెలియనిది కాదన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తే ప్రధాని మోడీ ఎందుకు వస్తారని ఆయన ప్రశ్నించారు. దేశంలో రైతులను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద 15 వేల రైతు భరోసా కింద ఇస్తామని హామీ ఇచ్చిందని ఇంతవరకు అందించలేదని అన్నారు. రైతులకు రైతు భరోసా కింద నిధులు ఇవ్వరు కానీ కాంగ్రెస్ మంత్రులైన పొంగులేటి శ్రీనివాస్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు బిల్లులు చెల్లిస్తారని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, బోనస్ 500 రూపాయలు ఇస్తామని అది ఎక్కడ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొట్ట కొడుతున్నారని ఆయన దుయబట్టారు. రైతులకు రుణమాఫీ చేయదు, ఎందుకంటే ప్రభుత్వం వద్ద పైసలు లేవన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ట్లు, ఇచ్చిన హామీలకు పొంతన లేదన్నారు రైతులకు పంట నష్టం కింద 10000 ఇస్తామని హామీ ఇచ్చారని, అది ఇవ్వనందున ఎకరానికి 25000 పంట నష్టం అందించాలని బీజేపి డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎన్ ఎస్ ఎఫ్ ను కాంగ్రెస్ తెరవదాని ఫ్యాక్టరీలను బిజెపి ఏ తెలుస్తుందని అన్నారు పసుపు బోర్డును తీసుకువచ్చిన ఘనత తనదే నన్నారు. మాజీ ఎంపీ, ఎం.ఎల్.సి కవిత అహంకారానికి వెళ్లి జైలు పాలైందని, సోనియా గాంధీ సైతం అవినీతి పరురాలని, అందుకే దేశంలో ఓటమిని చవిచూస్తుందని అన్నారు. అంతేకాకుండా అవినీతిని, టెర్రరిస్టులను, పెంచి పోషిస్తుందని అన్నారు. ఎంపీగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డి, తాను లోకల్ లోకల్ ప్రాంతానికి చెందినవారమేనని అన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిజాంబాద్ జిల్లాకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి హిందూ సమాజం అంటే గిట్టదన్నారు. వారు రోహింగ్యాలకు ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అంకుల్ మీరు లోకలే మేము మర్యాద ఇస్తాం. నేను మాట్లాడకుండా వాళ్ళ ఇంటికాడ జీవన్ రెడ్డి ఇల్లు కిరాకి తీసుకున్నట్టు ఇప్పటిదాకా తీసుకురండి నీకు ఏం అంశాలు లేవు నా మీద నరేంద్ర మోడీ మీద ఏం అంశాలు లేవు ఏం చెప్తారు నా మీద మీరు చరిత్ర తిరగరాశిలో నిజాంబాద్ గడ్డమీద మర్చిపోయిండ్రు మోసాలు చేసి చేసి చేసి రైతుల్ని ఎంత మోసం చేసి అన్ని పార్టీలు ఇందూరు గడ్డమీదనే ఉంటుంది భారతదేశంలో వేరే జాగరాలకు ఉంటది ఇంకింత కారం పడితే మీకు ఎలక్షన్లో మీకు 20వేల తోటి అన్న ఇయాల 20,000 ఉన్నదీ పసుపు రేటు యావరేజ్ రేటు 15 వేల రూపాయలు ఉన్నది నేను చెప్తా అన్న సంవత్సరం కొద్దిగా మందులు తక్కువైంది 25000 పసుపు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉట్టిపాస్ పెడుతున్నారు వాళ్లు దిగుమతులు మన దగ్గరకి వెళ్లి చేసుకునేటట్టు వాళ్ళు మందు పదార్థాలు ఎంతుందుందో వాళ్ళు ల్యాబ్ టెస్టింగ్ చేస్తారు దానికి తగ్గట్టు కొద్దిగా మార్పులు చేసుకొని ఇవాళ వచ్చేసి ఏం మా మీద ఏం టైప్ చేస్తావ్ మీరు 75 సంవత్సరాల 2014 రాత్రి మీరు చేసింది అర్థత లేదు ఏమన్నా అంటే ప్రజలు అడిగి పోయి ఎలక్షన్ కమిషన్ కంప్లేట్ ఇచ్చిన ఇయ్యాల నీకు హిందువుల మీద ఏంది మీ పార్టీకి ఇందులో అంటే శత్రువులా మీకు నెత్తి మీద టూపు పెట్టి గడ్డం పెంచిండు షేర్వానీ చేసిండు ఏసి మల్ల ఉర్దూలో మాట్లాడుతున్నాడు రాష్ట్రపతి పాలన వ్యర్థం బిడ్డ రాజ్యాంగం అమలు చేయకపోతే నాటకాలు చేస్తున్నావ్ తిన్నావా హిందువులంటే ఎందుకురా భయ్ మీకు అంత గానం ఇయర్ రాజా ది ఆజాది గారు అన్న బాంగ్లాదేశ్ ఎందుకండీ ఇదేం పద్ధతి అండి హిందువుల మీద ఎందుకు అంటే అంత నా ప్రతి ఎందుకు మహిళలని పట్టించుకోరు యువత నాశనం చేస్తున్నా. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుదినేష్ కులాచారి,రాష్ట్ర కార్యదర్శిపల్లె గంగారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెద్దోళ్ల గంగారెడ్డి, , పాల్గొన్నారు.

# అక్కడ ఓడారు... ఇక్కడ గెలుస్తారా...?

(మొదటిపేజీ తరువాయి..)

**అభ్యర్థులు ఓడారు ఇలా...**

నిజామాబాద్‌కు చెందిన ఎంపి అరవింద్ కోరుట్ల నుంచి శాసన సభకు పోటీ చేసారు. నిజామాబాద్ రూరల్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, జగిత్యాల నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పోటీ చేసారు. ఈ ముగ్గురి బలబలాలు శాసన సభ ఎన్నికల్లో ఇలా ఉన్నాయి. కోరుట్లలో పోటీ చేసిన ధర్మపురి అరవింద్ రెండో స్థానానికి పరిమితం అయ్యారు. బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన సంజయ్‌కు 72,115(39.28) ఓట్లు రాగా ధర్మపురి అరవింద్‌కు 61,810 (33.67) ఓట్లు వచ్చాయి. ఇక్కడ కాంగ్రెస్‌కు 39,647(21.6) ఓట్లు మాత్రమే వచ్చాయి. ఎంపి అరవింద్ 10,305 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

నిజామాబాద్ రూరల్ నుంచి పోటీ చేసిన బాజిరెడ్డి గోవర్ధన్ కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో 21,963 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కాంగ్రెస్‌కు 78,378 (40.19) ఓట్లు రాగా బాజిరెడ్డి గోవర్ధన్‌కు 56,415 (28.93) ఓట్లు వచ్చాయి. కాగా బిజెపికి 49,723 (25.5) వచ్చాయి.

జగిత్యాలలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన జీవన్‌రెడ్డి రెండో స్థానానికి పరిమితం అయి 15,822 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్‌కు 54,421 (30.86), గెలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కు 70,243 (39.83) ఓట్లు వచ్చాయి. బిజెపి మూడో స్థానంలో ఉన్న బిజెపికి 42,138 (23.89) ఓట్లు మాత్రమే రావడం విశేషం.

ఇలా ముగ్గురు అభ్యర్థులు అయా అసెంబ్లీ నియోజక వర్గాలలో రెండో స్థానానికి పరిమితం కావడం విశేషం. ఇద్దరు సీనియర్ లీడర్లుగా పేరున్నప్పటికి ఒకటి, రెండుసార్లు ఓడిన తిరిగి తమ సత్తా నిరూపించుకున్న వారే ఉన్నారు. మొదటిసారి అసెంబ్లీకి పోటీ చేసిన అరవింద్ ఓటమిని చావిచూసారు. ఓటమి చెందిన అనుభవంతో ఇప్పుడు పార్లమెంట్ స్థానంలో నెగ్గుకు రావడం శయశక్తుల ప్రయత్నాలు చేస్తున్నారు.

**సామాజిక వర్గం కలిసి వచ్చేనా...?**

నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో బిసి సామాజిక వర్గం సంఖ్య కీలక స్థాయిలోనే ఉంటుంది. బిజెపి సిట్టింగ్ ఎంపి ధర్మపురి అరవింద్ మున్నూర్‌కాపు సామాజిక వర్గం కావడంతో బిఆర్ఎస్ ఇదే కోవలో అదే సామాజిక వర్గానికి చెందిన సీనియర్ ఎమ్మెల్యేగా, మాస్ లీడర్‌గా పేరున్న బాజిరెడ్డి గోవర్ధన్‌ను తెరపైకి తెచ్చింది. దీంతో ఈ సామాజిక వర్గంలోని ఓటర్లు ఏటువైపునకు మొగ్గు చూపుతారనేది ప్రశ్నార్థకంగా మారింది. దీనికి తోడు అయా పార్టీల బలబలాలు సైతం కీలకంగా పని చేయాల్సి అవసరం ఉందనే చర్చ కూడా ఉంది. మరోవైపు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన జీవన్‌రెడ్డికి అన్ని విధాలుగా అ సామాజిక వరం మద్దతును కూడగట్టేందుకు ముమ్మర ప్రయత్నాలు సాగుతున్నాయి. జగిత్యాల నుంచి బోధన్ వరకు ఏడు నియోజక వర్గాలలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉండటం కూడా కలిసి వచ్చే అంశంగా చెబుతున్నారు. జీవన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, భూపతిరెడ్డి, సుదర్శన్‌రెడ్డిలు కీలకంగా మారారు. అయితే కాంగ్రెస్‌లో నాయకులు ఏ మేరకు కలిసి వస్తారనేది వేచి చూడాలి మరి.

**వాళ్లే బలం...**

ప్రస్తుతం ఎంపిగా బరిలో ఉన్న వారు అయా పార్టీ నేతలతో పాటు కార్యకర్తలను నమ్ముకొని పని చేసుప్తున్నారు. మరోవైపు పార్టీ కీలక నేతలతో ప్రచారం చేయించిన గట్టెక్కేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఏడు అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్‌కు మూడు, బిజెపికి రెండు కాంగ్రెస్‌కు రెండు స్థానాలు ఉన్నాయి. వీరిని దృష్టిలో ఉంచుకోని చక్రం తిప్పుతున్నారు. అలాగే పార్టీ ముఖ్య నేతలతో పాటు పార్టీ కార్యకర్తలను ఏకం చేసి పని చేసే పనిలో పడ్డారు. అయితే కాంగ్రెస్‌లోకి వలసలు పెరగడంతో పాటు బిజెపి, బిఆర్ఎస్‌లకు కొంత ఇబ్బందికరంగా మారుతుంది. గ్రామీణ స్థాయి, మండల స్థాయి నాయకులకు కాపాడుకోవడమే కాకుండా పార్టీ నుంచి చేయి జరగకుండా జాగ్రత్త పడుతున్నారు. చివరకు ఏమౌతుందో కానీ ఇప్పుడైతే జోరుగా ఊషారుగా ప్రచారం చేస్తున్నారు.

# అభ్యర్థులకు బోర్డు, ఫ్యాక్టరీ ఫీవర్

(మొదటిపేజీ తరువాయి..)

తెరిపిస్తుందని, కాంగ్రెస్ వల్ల కాదు. బిఆర్ఎస్ సంగతి మర్చిపోవాలి....

*-బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్.*

పసుపు బోర్డు పేరుతో బిజెపి ఓట్ల నాటకం ఆడుతుంది. ఇంతకు ముందు రైతులు నమ్మారు. కానీ ఇప్పుడు నమ్మే పరిస్థితి లేదు. కవిత ఎంపిగా ఉన్నప్పుడే పసుపు బోర్డు కోసం పార్లమెంట్‌లో డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బాల్కొండ నియోజక వర్గంలో పసుపు బోర్డు కోసం స్థలం కూడా కెటాయించింది. కానీ ఇప్పటి వరకు దానికి ఊసే లేదు. కానీ ఎంపి అరవింద్ మాత్రమే పసుపు బోర్డు వచ్చిందని రైతులను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ వివాదం కోర్టులో ఉండటంతో తెరిపించేందుకు ఇబ్బందులు ఉన్నాయి. వాటిని బిఆర్ఎస్ ప్రభుత్వమే దాదాపుగా క్లియర్ చేసింది...

*-బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్*

పసుపు బోర్డు అనేది ఎన్నికల నాటకం మాత్రమే. తెలంగాణకు బోర్డు ఇస్తామని పిఎం చెప్పారు. కానీ అది ఎక్కడ ఏర్పాటు చేస్తారు. దానికోసం తయారు చేసిన నియమనిబంధనలు ఏవి.? అవేవి లేవు. ఎన్నికల్లో గెలుపు కోసమే అబద్ధాలు చెపుతున్నారు. షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీ వేసిందని, కమిటీ నివేదిక రాగానే ఫ్యాక్టరీ తెరిపిస్తాం....

*-కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి.*

ఎన్నికలు రాగానే నేనంటే నేను... నేను చేస్తానంటే నేను చేస్తా... అంటు పార్టీల అభ్యర్థులు నానాయాగి చేయడం పరిపాటిగా మారింది. నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు తీసుకు రావడం, బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడం మాతోనే సాధ్యం అంటే మాతోనే సాధ్యం అంటు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. పసుపు బోర్డు తెచ్చామని ఎంపి అరవింద్ గొంతు చించుకొని అరుస్తుంటే, తెచ్చిన బోర్డు ఎక్కడ పెట్టారో చూపించాలని కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు బల్లగుద్ది మరి సవాల్ విసురుతున్నారు. వచ్చింది వచ్చింది అని బిజెపి అంటునే, ఎన్ఎస్ఎఫ్‌ను బిజెపియే తెరిపిస్తుందని అరవింద్ చెప్పుకు వస్తున్నారు. కానీ కాంగ్రెస్ వల్లనే సాధ్యం అవుతుందని, ఇప్పటికే శాసనసభ కమిటీ వేసామని చెపుతున్నారు. ఇలా మూడు పార్టీలు ముచ్చటగా ఇప్పుడు పసుపు బోర్డును, ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీని ముందు వేసుకొని పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఊకదంపుడు ప్రసంగాలు చేస్తున్నారు.

**పసుపు బోర్డుపై అన్ని అనుమానాలే...**

గత ఎన్నికల్లో బిజెపి ఎంపి అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ బాండ్ పేపర్‌పై రాసిచ్చి గెలిచిన వంద రోజుల్లో నిజామాబాద్‌కు పసుపు బోర్డు తీసుకువస్తానని పేపర్‌పై రాసిచ్చారు. రైతులు అదే నమ్మకంతో గెలిపించారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ వంద రోజుల సంగతి ఏలా ఉన్న రెండున్నర సంవత్సరాల తర్వాత వరంగల్‌లోని సుగంధ ద్రవ్యాలబోర్డు కార్యాలయాన్ని నిజామాబాద్‌కు తరలించి ఇక్కడ కార్యాలయాన్ని ఏర్పాటు చేసారు. దీనిని అప్పటి కేంద్ర మంత్రి పియూస్ గోయాల్ ప్రారంభించారు. పసుపు బోర్డు కంటే ఉన్నతమైనది అన్ని దినుసులకు మార్కెట్ ఉంటుందని ఎంపి అరవింద్ నచ్చజెప్పి నమ్మించే ప్రయత్నాలు చేసారు. దీంతో స్థానిక పసుపు రైతులు, ప్రజా సంఘాలు ఆందోళనకు దిగాయి. కానీ వీటిని పట్టించుకోలేదు. సరిగ్గా 2023 శాసనసభ ఎన్నికల బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ తెలంగాణకు పసుపు బోర్డు ఇస్తున్నట్లు ప్రకటించారు. అందుకు సంబంధించిన గెజిట్‌ను కూడా విడుదల చేసారు. ఈ గెజిట్‌లో తెలంగాణ అనే పేరు తప్ప ఎక్కడ ఏర్పాటు చేస్తారనే వివరాలు స్పష్టంగా లేవు అనేది ప్రచారంలో ఉంది. దీనికి తోడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత పసుపు బోర్డు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు. దాని విధివిదానాలను పంపాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసారు. ఇలా గత ఎన్నికల్లో ప్రారంభం అయిన నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు వివాదం నేటికి ఓ కొలిక్కి రాలేదు. ఈ ఎన్నికల్లో బిజెపిని టార్గెట్ చేస్తు కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు పసుపు బోర్డు లక్ష్యంగా విమర్శలు చేస్తున్నాయి. ఇక ఈ ఎన్నికల్లో ఆసియా ఖండంలోనే పేరు గాంచిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు.

**ఎన్ఎస్ఎఫ్‌కు పూర్వవైభవం వచ్చేనా..?**

పార్లమెంట్ ఎన్నికల్లో బోధన్ ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీ కీలకంగా మారింది. ఇటు బిజెపి అటు కాంగ్రెస్‌తో పాటు బిఆర్ఎస్ సైతం ఫ్యాక్టరీ లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. టిడిపి హాయంలో ప్రైవేట్ చేతులోకి వెళ్లిన ఫ్యాక్టరీ చివరకు మూతపడి కనుమరుగు అయ్యే స్థాయికి వచ్చింది. 2005 నుంచి 2015 వరకు ప్రైవేట్ చేతుల్లో కొనసాగిన 2015లో లేఆఫ్ అయింది. ఇప్పటికి అతిగతి లేకుండా ఉంది. 2014లో బిఆర్ఎస్ పార్టీ ఫ్యాక్టరీని పావుగా వాడుకొని అధికారంలోకి వస్తే వంద రోజుల్లో తెరిపిస్తామన్నారు. కానీ తొమ్మిదేళ్ల పాలనలో అ ఫ్యాక్టరీ అతిగతి లేకుండా పోయింది. 2019 ఎన్నికల్లో అటు పసుపు బోర్డు ఇటు షుగర్ ఫ్యాక్టరీ పేరుతో పాదయాత్ర చేసిన బిజెపి ధర్మపురి అరవింద్ పసుపు బోర్డుతోనే తంటాలు పడుతున్నారు. కానీ షుగర్ ఫ్యాక్టరీ సంగతి గాలికి వదిలేసారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫ్యాక్టరీ తెరిపిస్తామని చెప్పారు. అధికారంలోకి రాగానే శాసన సభ కమటీ వేసారు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు రావడంతో ఈ ఫ్యాక్టరీ తెరపైకి వచ్చింది. బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు మేం తెరిపిస్తామంటే మేం తెరిపిస్తామని భారీగా ప్రచారం చేసుకుంటున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రాజకీయంగా, ఆర్థికంగా బలంగా ఉన్న పసుపు రైతులు అంటే ఇప్పుడు అన్ని పార్టీల్లోని అభ్యర్థులకు గుబులుగానే ఉంది. గత ఎన్నికల్లో 183 మంది పసుపు రైతులు పోటీ చేసి కవితను ఓడించి, అరవింద్‌ను గెలిపించారు. కానీ పసుపు బోర్డు రాకపోవడంతో పసుపు రైతులు ఏటువైపునకు అడుగులు వేస్తారనే చర్చ రాజకీయ వర్గాలను కుదిపేస్తుంది.

ఇంతకు ఈ రాజకీయ ఎన్నికల రణక్షేత్రంలో పసుపు బోర్డు, షుగర్ ఫ్యాక్టరీ కలగా మిగులుతుందా..? లేదా అనేది వేచి చూడాల్సిందే మరి.

## తాలుక హరిజన సంఘంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**బోధన్ .ఎప్రెల్ 5(ప్రజా జ్యోతి )**
డాక్టర్. బాపు జగ్జీవన్ రాం గారి 116వ జయంతి ని తాలూకా హరిజనా సంఘం శక్కర్ నగర్ లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.అయన చిత్ర ఫటానికి పులా మాళలు వేసి నివళులు అర్పిచారు ఈ సందర్బంగా అయన చెసిన సెవాలను స్మరించుకున్నరు ఈ కర్యక్రమంలొ సంఘం అద్యెక్షులు జ్ఞనేశ్వర్ కర్యదర్శి బిక్షపతి సంఘ సభ్యులు గజపక సాగర్ గంద మళ చంద్రయ్య రావి తదితరులు పాల్గొన్నరు.

## సాలురాలో ఘనంగా మజి ఉప ప్రదాని జయంతి వేడుకలు



**బోధన్ .ఎప్రెల్ 5(ప్రజా జ్యోతీ )**
సాలురా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో ఎంపీపీ బుద్దె సావిత్రి, పీఆర్టియూ నాయకులు ఇల్తెపు శంకర్, గ్రామ పెద్దలు బుద్దె రాజేశ్వర్, అల్లె రమేష్, కేజీ గంగారం, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సింగడి పాండు, స్వామి గౌడ్, ఖదీర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లింబూరి లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం పెద్దలు రాజేందర్, రాహుల్ లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ సాలూరు అధ్యక్షులు మొందూరు లక్ష్మణ్, రాజు, సుభాష్ ,చందు, గ్రామ ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రామాలయ విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు.....

**రుద్రూర్, ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండలంలోని అంబం(ఆర్) గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మీపూర్ క్యాంప్ లో శుక్రవారం శ్రీ రామాలయం విగ్రహా ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. బుధవారం నుండి ప్రారంభం అయినా రామాలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు గురువారం రోజు లక్ష్మీపూర్ గ్రామంలో విగ్రహాలను ఊరేగించారు. అనంతరం ఆలయం వద్ద తీసుకొచ్చి వేదా పండితులతో హెూమం , కుంకుమార్చనా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. శుక్రవారం సీతారాముల విగ్రహాల ప్రతిష్టపన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కమ్మ బేబీ, మేక శ్రీనివాస్, నెక్కంటి సురేష్, వెంకన్న, రాంబాబు, వీర్రాజు, శ్రీను తదితరులు ఉన్నారు.



# మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారికి భారతరత్న ఇవ్వాలి.!

## నేటి యువత బాబు జగ్జీవన్ రామ్‌ని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాలకు రావాలి..!

**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) ఏప్రిల్05:**
ఆర్మూర్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో ఇంఛార్జి శ్యామ్ మాదిగ గారి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో ఇంఛార్జి శ్యామ్ మాదిగ మాట్లాడుతూ.. స్వతంత్ర సమరయోధుడిగా భారత ఉప ప్రధానిగా వివిధ శాఖల్లో కేంద్ర మంత్రిగా దేశ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్



గారికి భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వలను డిమాండ్ చేశారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు చిన్న వయసులోనే చట్టసభల్లో అడుగుపెట్టారని ఆయన పేర్కొన్నారు. 50 ఏళ్ల పాటు పార్లమెంటు సభ్యుడిగా 33 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేశారని అన్నారు. రక్షణ, వ్యవసాయ, రైల్వే, పోస్టల్, కార్మిక, కమ్యూనికేషన్, ఇరిగేషన్ శాఖలకు మంత్రిగా దేశానికి సేవలు అందించారని అన్నారు. నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ గారిని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాలకు రావాలని పిలుపునిచ్చారు.కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేశారన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు పాటుపడ్డారని అన్నారు. స్వేచ్ఛ సమానత్వం కోసం కృషి చేశారని అలాంటి మహోన్నత వ్యక్తికి భారతరత్న ఇవ్వడంలో ఆలస్యం జరిగిందని ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాబు జగ్జీవన్ రామ్ గారికి భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాలన్నాని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగం శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సంకేపల్లి విప్లవ్ మాదిగ,నాగం అనిల్ మాదిగ, తరుణ్ మాదిగ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు, కార్మిక, విద్యార్థి, యువజన వ్యతిరేక బిజెపి పార్టీని ఓడించండి.!

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు పిలుపు.

**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) ఏప్రిల్05:**
రైతు కార్మిక విద్యార్థి యువజన వ్యతిరేక బిజెపి పార్టీని ఓడించి దేశాన్ని కాపాడాలని ప్రజలకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నిజామాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి దాసు పిలుపును ఇచ్చారు. ఆర్మూర్ పట్టణంలోని ఐ.ఎఫ్.టి.యు కార్యలయం లో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి దాసు పాల్గొని మాట్లాడుతూ..నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలనలో నిరుద్యోగం, ఆకలి,అసమానతలు, అప్పులు హద్దుదాటీనాయని ఆయన అన్నారు. అన్నదాత రైతన్న భూమిని కార్పోరేట్ కంపెనీలకు కట్ట బెట్టడానికి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను మోడీ సర్కార్ తీసుకొస్తే ఢిల్లీ రైతులు సంవత్సరం ఉద్యమించిన, రైతులను కాల్చి చంపుతోందని ఆయన అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లతో కార్మికులకు మోడీ ప్రభుత్వం మరణ శాసనం విధిస్తుందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల కొలువులు, ఉపాధి భద్రత నీళ్ల



మూటగా మారిందని ఆయన అన్నారు. దేశాన్ని అప్పుల కొంపగా మార్చి, ప్రజల ఆలోచనలను వక్రమార్గం పట్టించడానికి మతం పేరుతో, రాముడి పేరుతో కుట్ర చేస్తుందని ఆయన తెలిపారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి, లౌకిక ప్రజాస్వామ్యక విలువలను పాతర వేయడానికి ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. ప్రశ్నించే వాళ్లను నిర్బంధిస్తూ.. భిన్నించే వాళ్లను వేధిస్తూ.. సెంటిమెంటు, డబ్బులతో మళ్లీ అధికారం చేపట్టాలని కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. దేశభక్తితో ప్రజా సంపదను, హక్కులను,భవిష్యత్తును కాపాడుకోవడానికి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ని ఓడించాలని దాసు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
ఈ సమావేశంలో న్యూ డెమోక్రసీ ఆర్మూర్ సబ్ డివిజన్ కార్యదర్శి సూర్య శివాజీ ప్రజా సంఘాల నాయకులు లక్ష్మక్క భానుచందర్,వి.పద్మ,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి)05:**
భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు కలిగోట ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని వేడుకలు నిర్వహించారు.ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మినీ ట్యాంక్ బండ్ అరుంధతి నగర్ మార్గంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ యొక్క ఆశయాలను, ఆదర్శాలను ప్రతి వ్యక్తి పునికి పుచ్చుకొని రాబోయే కాలంలో దీన,దళిత,పేద ప్రజలను అభివృద్ధి చేయడానికి ఏ విధంగా అయితే భారత ప్రధాని నరేంద్ర మోడీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని సబ్కా సాత్, సభ్ కా వికాస్ అనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారో అదేవిధంగా రాబోయే కాలంలో భారత ప్రధానిగా మరోసారి నరేంద్ర మోడీని ఎన్నుకొని బాబు జగ్జీవన్ రామ్ యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ గిరిజన మోర్చ కన్వీనర్ కొర్ర గంగాధర్, బిజెపి సీనియర్ నాయకులు పాన్ శ్రీను, బిజెపి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు దొండీ ప్రకాష్, ఓబీసీ మోర్చా ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు బాసెట్టి రాజ్ కుమార్, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ కార్యదర్శి రెడ్డబోయిన దక్షిణామూర్తి, దళిత మోర్చ ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్గజీవన్ రామ్ జయంతి వేడుకలు



**రుద్రూర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :**
స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్గజీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం రుద్రూర్ మండలంలోని అంగడి బజార్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్ర శేఖర్, నగేష్, షేక్ నిస్సార్, గొల్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సాధానాశూరుల కళా ప్రతిభ



**ముప్కాల్ (ప్రజా జ్యోతి) :**
మండల కేంద్రం లో సాధన శూరుల కళా పదర్శన అందరిని ఆకట్టుకుంది. వారి ఇంద్రజాల ఆటలో గల మెలకువలు అందరిని అలరింప చేసాయి. అధ్యంతం నవ్వుల మయంలో ముంచెత్తాయి. పద్మశాలి సంఘము వారి ఆధ్వర్యంలో ఈ కళా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. రాష్ట్రములో ప్రతి గ్రామం లో గల పద్మశాలి లను కలసి వారు ఆటను ఆడి గ్రామాల్లో అందరిని అలరించి పోతారు. ఈ కార్యక్రములో పద్మశాలి సంఘ అధ్యక్షులు చిల్క గోపాల్, చిన్నయ్య, సుదర్శన్,కళాబృందం సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాపు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి

**ముప్కాల్ (ప్రజా జ్యోతి) :**
మండల కేంద్రం లో బాపు జగ్జీవన్ రావు 116 జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా కార్యదర్శి విజయ్ జగ్జీవన్ రావ్ కు పూల మాలలు వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నర్సారెడ్డి, టి. సాయన్న, రమేష్,గంగారాం, గంగాధర్,అధ్యక్షులు లింగం తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీపీ ప్రేమ్ నాయక్ గారి పితృమూర్తి భౌతికకాయానికి నివాళులర్పించిన ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్





**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 05:** నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్ తాండ ఎంపీపీ ప్రేమ్ నాయక్ గారి పితృమూర్తి కీర్తిశేషులు తారాచంద్ నాయక్ గారు పరమపదించారు కావున వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నిజామాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ గారు భౌతిక కాయనీకి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎంపిపి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. వారి వెంట జిల్లా యువ నాయకులు ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ గారు,మండల వైస్ ఎంపీపీ అన్నం సాయిలు గారు,మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ గారు,శ్రీనివాస్ రెడ్డి గారు,కోర్వ దేవేందర్ గారు,మాజీ ఎంపీటీసీ గంగారాం నాయక్ ,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్ ,మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు గారు,ప్రకాష్ నాయక్ , సామ్యా నాయక్ గారు,తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రాంకు ఘనంగా నివాళులు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్

**నిజామాబాదు అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్05:** : దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ జయంతి వేడుక నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ కమాన్ వద్ద గల జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పాత అంబేడ్కర్ భవన్ లో జరిగిన కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిణి శశికళ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరై డాక్టర్ బాబూ జగ్జీవన్ రాంకు శ్రద్ధాంజలి ఘటించారు



# జగ్జీవన్ రావ్ ఆలోచన విధానాలను యువకులు ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 05:** కాంగ్రెస్ భవన్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది

ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం వారి పక్షాన ఎల్లప్పుడూ పోరాటం చేసిన వ్యక్తి అని, తన జీవితకాలం మొత్తం అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి సఫలీకృతం చేసిన మహోన్నత వ్యక్తి అని, అణగారిన వర్గాల ప్రజలకు ఉన్నత పదవులు రావడానికి వారు ఉన్నత పదవులు చేసే విధంగా కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రావు గారు అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. అలాంటి మహానుభావుడు యొక్క ఆశయాలను ఆలోచనలను దేశ ప్రజలందరూ ఆచరించి ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశంలో కేంద్రంలో ఉన్న ప్రభుత్వం కులాల వారీగా ప్రజల్ని విభజిస్తూ మతాలవారీగా విభజిస్తూ పరిపాలన చేస్తుందని, గతంలో బాబు జగ్జీవన్ రామ్ లాంటివారు దేశంలో కుల నిర్మూలన కోసం పోరాడి ప్రజలందరూ సుఖ సంతోషాలతో సమాన హక్కులతో జీవించాలని పోరాటం చేస్తే ప్రస్తుతం ఉన్న పాలకులు కులాల మధ్య చిచ్చు పెడుతూ పరిపాలన చేస్తున్నారని మానాల మోహన్ రెడ్డి దుయ్యబట్టారు. మరణం అనంతరం కూడా ప్రజల గుండెల్లో జీవించి ఉన్న బాబు జగ్జీవన్ రావు గారి యొక్క జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు.



రేపు తుక్కుగుడలో పిసిసి ఆధ్వర్యంలో నిర్వహించే సభను కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ తమ బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.గతంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు తుక్కుగుడ సభ విజయవంతం అయ్యే విధంగా చేసిన కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామని కావున రేపు జరిగే సభను కూడా విజయవంతం చేసి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా అందరూ కష్టపడాలి ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశవేణు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పగంగారెడ్డి, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేణు రాజ్ ,జిల్లా సేవదల్ అధ్యక్షులు సంతోష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్ ,విజయ్ పల్ రెడ్డి,మాజీ మేయర్ సుజాత ,మహిళా కాంగ్రెస్ నాయకులు గాజుల సుజాత, మలైకా బేగం, మాజీ కార్పొరేటర్ నరేందర్ గౌడ్, ప్రమోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్

**సిరికొండ, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** భారతదేశ స్వాతంత్ర్యం కోసం, కుల రహిత సమాజ నిర్మాణానికి, సామాజిక సమానత్వానికి అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్.నర్సయ్య అన్నారు.శుక్రవారం పాఠశాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని, సంఘసంస్కర్త డాక్టర్ బాబూజగ్జీవన్ రామ్ 116వ జయంతి, జాతీయ సమతా దినోత్సవం సందర్భంగా బాబూజగ్జీవన్ రామ్ చిత్రపటానికి సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్.నర్సయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.... దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, జాతి జనులను విద్యావంతులుగా, ఆత్మాభిమానులుగా చేయాలన్న



లక్ష్యంతో నిరంతరం పోరాడిన ఆదర్శనేత బాబూజీ అని కొనియాడారు. అవమానాలు, ఆటంకాలను విజయాలుగా మలుచుకున్న నిజమైన నాయకుడు, దేశం కోసం.. స్వాత్యంత్ర ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా, సాంఘిక సమానత్వం కోసం అణగారినవర్గాల అభ్యున్నతి కొరకు చివరి శ్వాస వరకూ తనజీవితాన్ని అంకితం చేసి,కృషి చేసిన జగ్జీవన్ రామ్ జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి, సతీష్, సంతోష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

**కోటగిరి, ఏప్రిల్ 5, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలో శుక్రవారం తెల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు మండల కేంద్రంలోని గాండ్ల వీరయ్య శుక్రవారం చనిపోవడంతో ఆయన అంత్యక్రియల హాజరై కుటుంబాన్ని పరామర్శించారు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబాన్ని ఓదార్చారు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు రాబోయే రోజుల్లో పేద కుటుంబాలకు అంత్యక్రియలకు ఇతర శుభకార్యాలకు అన్ని విధాల యువసేన తరపున సహాయ సహకారాలు అందిస్తామని సభ్యులు తెలిపారు ముదిరాజ్ సంఘం పెద్దలు కప్పు రాజయ్య చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని గాండ్ల వీరయ్య కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో యువసేన నిర్వాహకులు తెల్ల రవికుమార్, కప్పు సంతోష్, పెద్ద కాపు శ్రీకాంత్, పప్పుల యోగేష్, తదితరులు పాల్గొన్నారు.



## కాలం ఏదైనా సరే ఉదయం పూట వాకింగ్ చేయడం వల్ల చాలా మంచి బెనిఫిట్స్

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 05:** ఉదయాన్నే లేచి వాకింగ్ చేయడం అనేది చాలా మంచి అలవాటు. ఉదయం కుదరని వారు సాయంత్రం అయినా నడవడం మంచిది. వాకింగ్ చేయడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్న సంగతి తెలిసిందే.. దీంట్లో భాగంగా నిజామాబాద్ పాలిటెక్నిక్ గ్రౌండ్లో ఈరోజు ఉదయం పూట మార్నింగ్ వాకింగ్ చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ గారు, మార్నింగ్ వాకింగ్ వచ్చిన వారందరినీ, ఆప్యాయంగా పలకరిస్తూ, వారి మంచి చెడు, అడిగి తెలుసుకున్నారు, అనంతం వారితోటి కాసేపు క్రీడల్లో పాల్గొన్నారు. వారితో పాటు ఈ యొక్క మార్నింగ్ వాకింగ్ వచ్చిన మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ గారు, డిచ్పల్లి జెడ్పిటిసి దాసరి లక్ష్మీ నరసయ్య గారు, కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ దేవేందర్ గారు, వినోద్ గారు, తిరుమల్ గారు, వివిధ ఉద్యోగస్తులు. తదితరులు ఉన్నారు.



## ,,బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**బాల్కొండ (ప్రజా జ్యోతి) :**
కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి మరియు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారి సమక్షంలో ముప్కాల్ మండలం వెంచిర్యాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సామ రాజేందర్, ముప్కాల్ మాజీ ఎంపిటిసి గైని సాయన్న కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మరియు సునీల్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడానికి నిజామాబాద్ పార్లమెంట్ అత్యధిక మెజార్టీతో గెలుచుకొని తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే అవకాశాన్ని జీవన్ రెడ్డి కి కల్పించాలని సునీల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యంరెడ్డి, చిన్నారెడ్డి, ముప్కాల్ మాజీ సర్పంచి కొమ్ముల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశవర్కర్ల ఆధ్వర్యంలో బి. పి పరీక్ష లు



**ముప్కాల్ (ప్రజా జ్యోతి) :**
మండల కేంద్రం లో ఆశవర్కర్ల ఆధ్వర్యంలో బి. పి పరీక్ష నిర్వహించడం జరిగింది. ఏ.ఎన్.ఎం పర్యవేక్షణ లో 35 సంవత్సరాల వయస్సు దాటిన గ్రామప్రజలకు బి. పి ని పరీక్ష నిర్వహి0చారు. గ్లూకోస్ ని కూడా గ్రామం లో చాల మంది కి పంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆశవర్కర్లు అనిత, పద్మ,ఉమా తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జిఓఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం జయంతి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 05:**
ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో, జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన, అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరగని కృషిచేసిన సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధానమంత్రి వర్యులు శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని, నగరంలో రైల్వే కమాన్ ఆవరణలో గల, బాబు జగ్జీవన్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కృషిని కొనియాడుతూ... వారి తెలిపిన బాటలో పయనిస్తూ నిరంతరం అనగారిన ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు... ఇట్టి కార్యక్రమంలో టిజిఓ జిల్లా అధ్యక్షులు శ్రీ సంఘం అమృత్ కుమార్ , టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ కేంద్రబాధ్యులు పోల శ్రీనివాస్, .సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, అతిక్, సంజీవయ్య, విశాల్, గురుచరణ్ తదితరులు హాజరయ్యారు .



# తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలు



**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఏప్రిల్ 05:**
ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని సమ సమాజ స్థాపన కై కృషిచేసిన బాబు జగ్జీవన్ రావు జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ విశ్వవిద్యాలయం ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ భ్రమరాంబిక మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ జీవిత ఆచరణను ఈ తరం విద్యార్థినీ విద్యార్థులు అర్థం చేసుకొని ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. జగ్జీవన్ రావు నిరాడంబరత, ఆదర్శవంతమైన పరిపాలన విధానం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభివృద్ధిపట్ల ఆయన దార్శనికత నేటికీ భారతదేశానికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసినారు.

# బాబు జగ్జీవన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నిజామాబాద్ బిజెపి నాయకులు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 05:**
భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిజామాబాద్ సుభాష్ నగర్ రైల్వే కమాన్ చౌరస్తా వద్ద ఆ మహనీయుడి జయంతి వేడుకల్లో నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి అరవింద్, నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కుల చారి తదితరులు పాల్గొన్నారు.

# మ్యానిఫెస్టోలకు చట్టబద్దత కావాలి

### ఉమాశేషారావు
### లెక్చరర్ పొలిటిక్స్



**కామారెడ్డి ,ఏప్రిల్ 5, ( ప్రజాజ్యోతి )**
రాజకీయ పార్టీలను అభిప్రాయ ప్రకటన దళారులు అని రాజకీయ పార్టీలను పిలుస్తారు ఎన్నికల్లో గెలవడానికి రకరకాల జిమ్మిక్కులు చేయడం ఓకే ఎత్తయితే ఎన్నికల ప్రణాళిక పేరుతో మ్యానిఫెస్టోలను పోటాపోటీగా విడుదల చేసి మేము ఎన్నికైన తర్వాత ఇది చేస్తాం అది చేస్తామని ప్రజలను పెట్టే మార్గాల్లో మేనిఫెస్టో విడుదల ఒకటి ఏ రాజకీయ పార్టీ మేనిఫెస్టో చూసిన అరచేతుల స్వర్గం ఆచరణలో నరకం కనిపిస్తుంది ఏ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్న దేశ రాష్ట్ర ఆదాయ వనరులు సరిపోవు ఆ పార్టీల అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల పేదరికం సమాజిక ఆసమానతలు అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయి. కానీ పేదరికం నిర్మూలించబడలేదు. వస్తాంగాఆలోచిస్తేఉచితపథకాల వల్ల నిజమైన లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందా అనేది సందేహమే మన దేశంలో లబ్ధి దారుల ఎంపిక రాజకీయ సహితంగా జరుగుతాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూలమైనటువంటి వ్యక్తులకే పథకాలు చెందుతాయి. ఒక ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఉచిత పథకాలకు అర్హులుగా ప్రకటించబడుతున్నారు. భారత దేశంలో విద్య వైద్యం ఎంతో ఎంతో ఖరీదైనది ఎల్.కె.జి యూకేజీ లే లక్షల్లో డొనేషన్లు వసూలు చేసే కార్పొరేట్ కాలేజీలు ఉన్నాయి. చిన్న రోగం వస్తే లక్షల్లోవసూలుచేసేకార్పొరేట్ ఆసుపత్రుల చేతుల్లో పేదవాడి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసా సద్వినియోగం అయిందా లేదా అని పార్లమెంటరీ కమిటీలు,కాగ్ లు నివేదికలు చెప్పిన అతి గతి లేదు. ప్రజాధనం దుర్వినియోగం విషయంలో జవాబుదారితనం కనబడలేదు. ఏ రాష్ట్ర ప్రభుత్వంకేంద్రంయొక్కఅప్పులు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. పుట్టిన బిడ్డ పైనే కాదు పుట్టబోయే బిడ్డపైన అప్పుల భారం పడుతూనే ఉంది. నాణ్యమైన విద్య , నాణ్యమైన ఆరోగ్యం అందరికీ అందుబాటులో ఉండాలి. ఉపాధి మార్గాలను పెంచాలి ఈ రెండింటిని వదిలిపెట్టి ప్రజా కర్షణ పథకాలతో అధికారం లోకి రావడమే లక్ష్యంగాభావిం చి సాధ్యంగాని హామీలతో పోటీ పడుతున్నాయి మరొక విషయంస్పష్టంగాచెప్పదల్చుకున్నది ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన వారి ఇచ్చిన హామీలను అమలు చేయక పోతే చట్టపరంగా తీసుకునే చర్యలను కూడా మేధావులు ఆలోచించాలి. అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక మాట మాట్లాడుతూ హామీలపై తప్పించుకు తిరుగుతున్నారు. ప్రజలు ఎవరు కూడా బిక్షగాళ్లు కాదు. ఓటు బ్యాంకురాజకీయాల కోసం ఓటర్ల నా విధంగా తయారు చేస్తున్నారు అందుకే మేనిఫెస్టోలను కూడా చట్టపరిధిలో తీసుకొని వచ్చి అవి అమలు చేయకపోతే తీసుకునే చర్యలను వివరించాలి అందుకే మేనిఫెస్టోలో చిత్తు కాగితాలు గా కాకుండా చట్టబద్ధమైన రూపాన్ని కల్పించి ప్రజలకు విలువలు కల్పించాలి.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ .05:**
భారత మాజీ ఉప ప్రదాని శ్రీ బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏం జగన్మోహన్ గౌడ్ కోరారు వారి జయంతి సందర్భంగా ఈరోజు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు బీహార్ లోని సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రావ్ స్వతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా రాజకీయవేత్తగా ఆయన దేశానికి సేవలు అందించారని , బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించినటువంటి వ్యక్తి అని “ఆల్ ఇండియా డిప్రెస్ క్లాస్ లీగ్”సంస్థను స్థాపించి దేశంలో సమ సమాజ స్థాపన జరగాలని ఆకాంక్షించినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వసంతరావు, సురేష్ దొన్పాల్ ,అందిల. దీపక్, అయూబ్, పిల్లి శ్రీకాంత్, మాణిక్ రాజ్, పి వెంకటేష్,ఏర్రం విగ్నేష్, పులి జైపాల్, కిరణ్ కుమార్ గౌడ్ రవికుమార్, కేశవరావు నారాయణ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## 12వ తేదీన జిల్లా కబడ్డీ సంఘ కార్యవర్గ సమావేశం

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 05:**
నిజామాబాద్ జిల్లా కబడ్డీ సంఘం కార్యవర్గ సమావేశము స్థానిక సుభాష్ నగర్ లోని డి. ఎస్ .ఏ. స్విమ్మింగ్ పూల్ ఆవరణలో ఈనెల 12వ తేదీ ఆదివారం రోజున ఉదయం 11.00 గంటలకు నిర్వహింపబడును. లిలిఈ కార్యవర్గ సమావేశంలో సర్వసభ్య సమావేశం మరియు నూతన కార్యవర్గ ఎన్నికలతేదీ నీ నిర్ణయించబడును.(2024-2028 కాల పరిమితి కి గాను )కావున ఇట్టి సమావేశానికి పాలకవర్గ మరియు కార్యవర్గ సభ్యులందరూ తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. పైన తెలిపిన విషయాన్ని తమ దినపత్రికలో ప్రచురించి మరియు తమ కేబుల్ లో ప్రసారం చేయగలరని కోరుకుంటున్నాను.

## బాబు జగ్జీవన్ రాం జయంతి పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 05:**
బాబూ జాగ్జీవన్ రాం జయంతి సందర్భంగా నగరంలోని రైల్వే కమాన్ చౌరస్తాలో గల వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన . జెడ్పి చైర్మన్ శ్రీ దాదన్నగారి విట్టల్ రావు వినియోగదారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ తదితరులుపాల్గొన్నారు.



# తెలంగాణ వ్యవసాయ ఆధారిత ప్రాంతం

## ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మించిన ఘనత కాంగ్రెస్ దే

## రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసింది కాంగ్రెస్

## రైతును రాజు చేసింది కాంగ్రెస్

## గల్ఫ్ బాధితుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం

## బీడీ కార్మికులకు, రైతాంగానికి అండగా ఉంటాం

## గడిచిన ఐదు సంవత్సరాలు ఎంపీ అరవింద్ ఏం చేశాడు?

## పసుపు బోర్డు ఇస్తానని.. ఎక్కడ ఏర్పాటు చేశాడు? స్పష్టం చేయాలి

## కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి





**నిజామాబాద్ ఏప్రిల్05:( ప్రజాజ్యోతి )**

తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రైతన్నల కోసం ఎన్నో ప్రాజెక్టులను కట్టిన ఘనత, లిఫ్ట్ ఇరిగేషన్లను నెలకొల్పిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని, శ్రీరామ్ సాగర్ వరప్రదాయనిని నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందిపేట మండల కేంద్రంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో పార్టీ మండల అధ్యక్షుడు మందమైపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మూడు సంవత్సరాలు గడవకముందే మేడిగడ్డ ప్రాజెక్టు కృంగిపోవడం గత రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పరాకాష్టాన్ని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు చెక్కుచెదరకుండా లక్షల ఎకరాల్లో రైతులకు సాగు, తాగు నీటిని అందిస్తున్నాయని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలు బీజేపీ ఎంపీ అరవింద్ రైతులకు ఏమి చేశారో స్పష్టం చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో పసుపు బోర్డు తీసుకువస్తానని హామీ ఇచ్చి బాండ్ పేపర్ రాసిచ్చిన ఆయన ఎక్కడ పశు బోర్డు ఏర్పాటు చేశారో చూపించాలన్నారు. దీనికి తోడు దేశ ప్రధాని నరేంద్ర మోడీతో కూడా పసుపు బోర్డు నెలకొల్పుతున్నట్లు చెప్పించిన ఇప్పటికీ అతిగతి లేకపోవడం రైతులను మోసం చేసి పబ్బం గడుపుకోవడమే తప్ప మరొకటి కాదని అభిప్రాయపడ్డారు. అటు కేంద్రంలో ఇటు గత ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేశారా అంటూ ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నిజామాబాద్ ఎంపీగా ఉన్న అరవింద్ గల్ఫ్ బాధితుల కోసం ఏం చేశారని ప్రశ్నించారు. తన పదవీకాలంలో ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో స్పష్టం చేయాలని ప్రశ్నించారు. కేవలం మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత పై ఉన్న వ్యతిరేకతతో రైతులు అరవింద్ ను గెలిపించారే తప్ప మరొకటి లేదని అన్నారు. రైతులను ఆదుకున్న ఘన చరిత్ర కాంగ్రెస్ కు దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. తాను ఎంపీగా గెలిస్తే గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటుతోపాటు గల్ఫ్ బాధిత కుటుంబ సభ్యులకు ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గల్ఫ్ బాధిత కుటుంబాలలోని పిల్లలకు ఉచిత విద్యతోపాటు ఆరోగ్య భీమా కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ ను ప్రజలు ఆదరించి రెండు పర్యాయాలు అధికారం కట్టబెడితే రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని, కుటుంబ సభ్యులను చక్కదిద్దడంతోనే సరిపోయిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ దురదృష్టవశాత్తు కేసీఆర్ మాయ మాటలు నమ్మిన ప్రజలు 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని అధికారానికి దూరంగా ఉంచారని, మళ్లీ ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వడం సంతోషకరమైన విషయం అని చెప్పారు. అలాగే కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఇటు రాష్ట్రం అటు దేశం బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పారు. రాష్ట్ర, దేశ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ గడిచిన ఎన్నికల్లో 6 గ్యారంటీల పథకాలపై మాట్లాడారు. ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీని, పథకాలు అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రైతును రాజు చేసి రైతంగానికి పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీని కి అండగా మరోసారి నిలబడాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ ఎంపీగా తనను గెలిపిస్తే ఏకకాలంలో రైతులకు రుణమాఫీ తో పాటు, గల్ఫ్ బాధితులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, బీడీ కార్మికులకు అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.

### 400 ఎకరాల్లో లక్కంపల్లి సెజ్ కు భూమి కేటాయించింది కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే

పక్కనే ఉన్న లక్కంపల్లి సేజ్ కోసం 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ పార్టీ కేటాయిస్తే గత ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యాయని ధ్వజమెత్తారు. తనను ఎంపీగా గెలిపించిన మరుక్షణం కేంద్రంతో కొట్లాడి నిరుద్యోగుల కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా పాటుపడతానన్నారు. సెజ్ లో ప్రాజెక్టులను నెలకొల్పి వివిధ కంపెనీల ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలిగించే విధంగా పాటుపడతానని హామీ ఇచ్చారు. అప్పటి మాజీ ఎంపీ కవిత హంగు ఆర్భాటాలకే తప్ప నిరుద్యోగుల గురించి ఆలోచించలేదని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా ఎంపీ అరవింద్ ఒక్కరికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించిన పాపాన పోలేదని మండిపడ్డారు. బాండ్ పేపర్లు రాసిచ్చి రైతులను మోసం చేసి ఓట్లు దండుకున్నారని, మళ్ళీ ఇప్పుడు రైతులను మోసం చేయడానికి కొత్త నాటకాన్ని తెరపైకి తీసుకువస్తున్నారని అలాంటి కల్లబొల్లి మాటలను రైతులు నమ్మవద్దని సూచించారు.

### కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ఒక రైతు: మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

రైతంగానికి అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ. అందుకనే హై కమాండ్ అన్ని విధాలుగా ఆలోచించి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ఎంపిక



చేసింది. ఆయన కూడా ఒక రైతే, వ్యవసాయం చేస్తూ ఉంటారు. రైతుల బాధలు ఆయనకు తెలుసు. మన తరపున మాట్లాడడానికి, పోరాటం చేయడానికి ఒక సరైన మనిషి కావాలి ఆయనే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. రానున్న ఎంపీ ఎన్నికల్లో ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. మన ప్రాంత మనిషిగా మన కోసం మాట్లాడడానికి ఆయన ఎల్లప్పుడూ మనతో కలిసి ఉంటారని చెప్పారు. గడిచిన 10 సంవత్సరాలలో ఇద్దరు ఎంపీలు మన ప్రాంతానికి చేసిందేమీ లేదని అన్నారు. ఒకరు అంగులు హార్భాటాలకు పోతే, మరొకరు బాండ్ పేపర్లకు పరిమితమయ్యారని అన్నారు. గడిచిన రోజులను మీరు పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ప్రతి ఒక్కరికి న్యాయం జరిగిందని చెప్పారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన లబ్ధి మరి ఏ ప్రభుత్వం చేయలేదని అన్నారు. గతంలో చేసిన తప్పే మళ్ళీ చేయకుండా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి మద్దతు తెలుపాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి: ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ రెడ్డి

రాష్ట్రంలో అమలు అవుతున్న 6 గ్యారెంటీ పథకాలపై ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గెలుపు కోసం కష్టపడాలని కోరారు. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, పథకాల అమలు తీరును ప్రజలకు వివరించాలన్నారు. అలాగే బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి పశువు బోర్డు ఏర్పాటు చేస్తానని రైతులను మోసం చేసిన తీరును కూడా ప్రజలకు తెలిసేలా చెప్పాలన్నారు. నిజామాబాద్ ఎంపీగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని గెలిపించుకుంటే నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కొట్లాడి నిధులు తీసుకువస్తానని, అభివృద్ధి కోసం పాటుపడతానని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం పాటుపడితే బూత్ స్థాయిలో ఉన్న కార్యకర్త దగ్గరికి తానే స్వయంగా వచ్చి ప్రతి సమస్య పరిష్కారానికి ముందుంటానని వారికి భరోసా కల్పించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మాజీమంత్రి మాండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీలు అరికెల నర్సారెడ్డి, ఆకుల లలిత, నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, గడుగు గంగాధర్, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, కౌన్సిలర్లు ఆకుల రాము, ఎస్సార్ రమేష్, ప్రసాద్, లిక్కి శంకర్, రింగుల భూషణ్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

